పత్రికా ప్రకటన

# ప్రారంభమైన రాంనగర్ వాణిజ్య భవన సముదాయాల పనులు

## ఏడాది లోగా పూర్తి చేయాలి

వీఎంఆర్డీఏ వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు

వీఎంఆర్డీఏ, జనవరి 6 : రాంనగర్లో వీఎంఆర్డీఏ ద్వారా చేపట్టనున్న వాణిజ్య భవన సముదాయాల పనులు ప్రారంభం కానున్నాయి. సోమవారం వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు తో కలసి సోమవారం పూజ చేసి పనులను ప్రారంభించారు. గత నెల 28వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేసిన పనుల్లో వాణిజ్య భవన సముదాయాలు కూడా ఉన్నాయి. శంకుస్థాపన చేసిన పనుల నుండి గత వారం విశాఖ వాలీ స్కూల్ రోడ్ పనులు ప్రారంభంకాగా వారంలో రెండో ప్రాజెక్టు కూడా పనులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు మాట్లాడుతూ రాం నగర్లో 3035 చ.మీ. వైశాల్యం లో నున్న స్థలం లో 13.50 కోట్ల రూపాయల అంచనా వ్యయం తో ఐ.టి, వాణిజ్య సముదాయాల కోసం నిర్మించడం జరుగుతోందని, ఈ పనులను యేడాది లోగా పూర్తి చేసి వినియోగం లోనికి తేవాలని గుత్తేదారుకు, ఇంజినీర్లకు సూచించారు. అనంతరం కమిషనర్ కోటేశ్వర రావు స్థలాన్ని అన్ని వైపులా పరిశీలించి ప్రధానంగా పార్కింగ్ ను దృష్టి లో పెట్టుకొని నిర్మాణం చేపట్టాలన్నారు. అవాంతరలేమైనా ఏర్పడితే వెంటనే తన దృష్టి కి తేవాలని అన్నారు.

**వినతులను త్వరగా పరిష్కరించాలి:** వీఎంఆర్డీఏకు వచ్చిన వినతులను త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని అధికారులకు కమిషనర్ కోటేశ్వర రావు ఆదేశించారు.

సోమవారం వ్యధ విభ ానికి  ఏడు దరఖాస్తులు   అందాయి.  ఎస్టేట్ కు రెండు, ప్లానింగ్ కు మూడు , ఇంజినీరింగ్ కు, అడ్మిన్ కు ఒక్కక్కటి రాగా  వాటిని ఆయా విభాగాలకు పంపుతు సత్వరమే జవాబులు అందజేయాలన్నారు. అనంతరం ఇంజినీరింగ్ పనుల పై  సమీక్షించారు. ప్రొజెక్టులన్ని ఎలాంటి ఆలస్యం కాకుండా పనులు వేగంగా జరగాలని ఆదేశించారు.  కొత్తగా చేపట్టబోయే ప్లానిటోరియమ్, నేచురల్ హిస్టరి ప్రొజెక్టుల పనులు ప్రారంభానికి కావలసిన సాంకేతిక పరపైన కమిటీల ఏర్పాటు,  టెండర్లు తదితర పనుల పై సమీక్షించారు.

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో  సెక్రెటరీ శ్రీనివాస్,  ఎస్.ఈ రామ్మోహన్ రావు,  చీఫ్ అర్బన్ ప్లానర్ సురేష్  , చీఫ్ అక్కౌంట్స్ అధికారి హరిప్రసాద్,  ఈఈ లు , ప్లానింగ్ అధికారులు తదితరులు హాజరైనారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ